RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం జూన్ 11, 2026
quicktodaynews.com


## ఘనంగా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు





**జనగామ, జూన్ 10 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ డీసీసీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్, టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కవ్వంపల్లి సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొట్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కళ్యాణం చంద్రమౌళి, చేపూరి వినోద్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఇల్లందుల బాబు, సింగపురం రాజు,నలిమేల ఏలీయా,ఎడ్ల కుమార్,నల్ల మహేందర్, అల్వాల రమేష్,పాకాల చిరంజీవి,రామగళ్ల కృష్ణ, ముత్యం భాస్కర్,జోగు రాంచంద్రం,చేపూరి రాజశేఖర్,తాటికాయల రాజు,తదితరులు పాల్గొన్నారు

# నెల్లుట్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామసభ





**జనగామ, జూన్ 10 (క్విక్ టుడే న్యూస్):**
లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం ప్రత్యేక గ్రామ సభను గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిప్రత్యేక గ్రామసభలో ముఖ్యంగాసాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ ఽ పారిశుద్ధ్యం, శుభ్రత, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ, సురక్షిత త్రాగునీరు. కాలానుగుణ వ్యాధులు రుతుపవనాల సంసిద్ధత. రుతుపవనాల సంసిద్ధతఽ ప్రజా ఆరోగ్యం. వరద నిర్వహణ ఽ నివారణ( గ్రామానికి ప్రత్యేకమైనది), సాంప్రదాయ వ్యవసాయం, ఎరువుల వినియోగం, వ్యవసాయ సలహాలు, వన మహోత్సవం ( ప్లాంటేషన్), విద్యుత్ఽ పవర్ సప్లై మేటర్, మన ఊరు– మన ప్రణాళిక– మన అభివృద్ధి. అనే అంశాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,ఎంపీడీఓ శివశంకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏ ఏఈ రోహిణి, పి హెచ్ సి డాక్టర్ ఉదయ్ కిరణ్, ఇరిగేషన్ ఏఈ కిషోర్, ఏ ఈ ఓ, ఎన్పీడీసీఎల్ ఏఈ శంకర్, మండలం రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిషోర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనిల్ రాజ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు వార్డులలో వార్డు సభలు



**జనగామ, జూన్ 10 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా జనగామ మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం రోజున వార్డు నెం. 21,23,24,25,26,27,28,29,30లలో వార్డు సభలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి, వైస్ చైర్మన్ భూష పర్వతాలు, వార్డు కౌన్సిలర్లు మామిడాల రజిత, గంగారబోయిన అనిత, పాము కుంట్ల ప్రసాద్, సేవెల్లి మధుసూదన్, చెంచారపు కరుణాకర్ రెడ్డి, హఫీజ్ ఫాతిమా, ముత్యాల మౌనిక, ఆరుట్ల రామ్ నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్, ప్రజాప్రతినిధులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వార్డు సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, పచ్చదనం అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలు, అవసరాలు మరియు అభివృద్ధి సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ చేరవేయడం మరియు ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు పేర్కొన్నారు.
కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

